పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి

- శానిటేషన్ పనులను నిత్యం పరిశీలించాలి
- మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతల తవ్వకం పూర్తి చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని/మంథని రూరల్, జూలై 4: పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణను గణనీయంగా మెరుగు పర్చాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, సిబ్బందికి సూచించారు. శానిటేషన్ నిర్వహణపై మంథని మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వార్డు అధికారులు, సూపర్‌వైజర్లతో, ఎంపీడీవో కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవం కార్యక్రమంతో పాటు పలు అంశాలపై కార్యదర్శులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 15 రోజుల్లో పారిశుధ్య నిర్వహణలో మార్పులు కనిపించాలని ఆదేశించారు. ఇకపై నిత్యం ఉదయం వార్డు అధికారులు, శానిటేషన్ సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలన్నారు. వన మహోత్సవం కింద గ్రామాల్లో నాటాల్సిన మొక్కల లక్ష్యం ప్రకారం అవసరమైన మేర గుంతల తవ్వకంపూర్తి చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

భూ కేటాయింపు పనులు పూర్తి చేయాలి

మంథనిలో అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ తదితర అంశాలపై మంథని ఆర్డీవో హనుమానాయక్‌తో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ నిర్మాణాలకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. గుంజమడుగు, సిరిపురం, అడవిసోమన్ పల్లి వద్ద బహుళ జాతీయ కంపెనీ కోకోకోలా ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం భూసేకరణ వివరాలు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సమీకృత గురుకులాల విద్యా సంస్థల ఏర్పాటు కోసం 25ఎకరాల భూమిని గుర్తించాలని ఆదేశించారు. సుందిళ్ల బ్యారేజీ, పంపు హౌజ్ వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం నిర్వాసితులకు చెల్లింపుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మంథని ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులు, ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వేర్వేరుగా జరిగిన ఈకార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి..

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలు, ఎక్లాస్‌పూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గద్దలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యాంశాల బోధన, మధ్యాహ్న భోజనం వంటి వివరాలను ఇటు విద్యార్థులను, అటు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎక్లాస్‌పూర్‌లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నీరు నిల్వ ఉండటాన్ని గమనించిన కలెక్టర్ గ్రౌండ్ లెవెలింగ్ పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలన్నారు. గద్దలపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సైతం కలెక్టర్ సందర్శించారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

మహనీయుల స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్రం

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్

మంథని, జూలై 4: మహనీయుల స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథనిలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ఎదుట ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జడ్పీ చైర్మన్‌కు సన్మానం

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను పలువురు తాజా మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. మంథనిలోని రాజగృహలో పుట్ట మధూకర్‌తో పాటు ఆయన సతీమణి పుట్ట శైలజకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్, బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, బత్తుల సత్యనారాయణ, ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, పూదరి సత్యనారాయణ, మాచిడి రాజుగౌడ్, కాయితి సమ్మయ్య, సత్యనారాయణ, కనవేన శ్రీనివాస్, నరేశ్ రావు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని రూరల్, జూలై 4: మండలం దుబ్బపల్లెకు చెందిన కాసిపేట మరియమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీటీసీ తగరం సుమలత, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వాటర్ డిస్పెన్సరీలను వినియోగించుకోవాలి

పెద్దపల్లి కమాన్, జూలై 4 : సీఎస్ఆర్ ద్వారా వసతి గృహాలకు వచ్చిన వాటర్ డిస్పెన్సర్‌లను వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లిలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహాన్ని గురువారం సందర్శించారు. యూనియన్ బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో వితరణ చేసిన నాలుగు వాటర్ డిస్పెన్సర్లను ప్రారంభించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి కేసుల పరిష్కారానికి కృషి

గోదావరిఖని, జూలై 4: కోర్టులో సింగరేణిపై వేసిన కేసుల సత్వర పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని సింగరేణి లీగల్ సెల్ బెల్లంపల్లి రీజియన్, రామగుండం రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్(లా) ఎస్ శిరీషా రెడ్డి తెలిపారు. తాజాగా డీజీఎంగా ప్రమోషన్ పొందిన శిరీషా రెడ్డిని ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రామగుండం, బెల్లంపల్లి రీజియన్‌లకు సంబంధించిన న్యాయ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని, ఏరియాలో పనిచేస్తున్న మహిళలు వేధింపులకు గురైనా, కక్ష సాధింపు చర్యలు, వ్యక్తిగత వేధింపుల సమస్యలు ఉంటే నిర్భయంగా చెప్పుకోవాలన్నారు. ఇక్కడ సీనియర్ లా అధికారి అఫ్రిన్ సుల్తానా, లా అసిస్టెంట్ వెంపటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్వేత, కవిత, రంజిత్, రాకేశ్ ఉన్నారు.

పాఠశాలకు జిమ్ సామగ్రి అందజేత

పెద్దపల్లి రూరల్, జూలై 4: తుర్కలమద్దికుంటకు మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన జిమ్ సామగ్రిని పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులకు వైస్ఎంపీపీ ముత్యాల రాజయ్య గురువారం కార్యక్రమంలో హెచ్ఎం మంజులత, కార్యదర్శి మసియొద్దీన్, డైరెక్టర్ జైపాల్, ఏఈవో శిరీష, నాయకులు ఈదునూరి వెంకటి పాల్గొన్నారు.

భూమి పూజ

పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ గంట రాములు

ఓదెల, జూలై 4: హరిపురంలో హైమాస్ట్ ఏర్పాటుకు జడ్పీటీసీ గంట రాములు గురువారం భూమి పూజ చేశారు. స్థానిక ఎస్సీ కాలనీ, గౌడ కాలనీల్లో జడ్పీ నిధులు సుమారు రూ. 2.54లక్షలతో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజుయాదవ్, నాయకులు తుమ్మల లక్ష్మయ్య, పర్వతాలు, ఓదెలు, రమేశ్, భిక్షపతి, రాజయ్య, రవి, శివశంకర్, శంకర్, మల్లయ్య, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేశాం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్, జూలై 4: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేశామని జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్ అన్నారు. మండంలోని వెన్నంపల్లిలో రూ.10లక్షలు, పెగడపల్లిలో రూ. 9 లక్షల జడ్పీ నిధులు, మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి దేవేందర్, కాసం శ్రీనివాస్‌రెడ్డి, నూనేటి కుమార్,రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ఈర్ల శ్రీనివాస్, కలవేన రమేశ్, కారుకూరి సత్యనారాయణ, వెల్తూరు రమేశ్, చొప్పరి శ్రీనివాస్ లు తదితరులు ఉన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శం

దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి, జూలై4: దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో గురువారం తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్లు, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, పలువురు జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

పెద్దపల్లి రూరల్, జూలై 4: రాఘవాపూర్‌లోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి సైబర్ నేరాలు, లైంగిక దాడులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు, మహిళల రక్షణ విషయంలో 100,1930, షీ టీమ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జీఎం కార్యాలయ ఉద్యోగులు

బొగ్గు బ్లాక్‌ల వేలం నిలివేయాలి

రామగిరి, జూలై 4: బొగ్గు గనుల వేలం డిమాండ్ చేస్తూ ఆర్జీ-3 ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకించారు. కార్యక్రమంలో జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ తోట రవీందర్, బ్రాంచి సెక్రటరీ బెల్లం శ్రీను, మల్లిక, జ్యోతి, లావణ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాండ్ ట్యాక్సీ ప్రారంభం

పెద్దపల్లి/మంథని రూరల్, జూలై 4: విలోచవరంలోని గోదావరి నుంచి సాండ్ ట్యాక్సీ ఇసుక విధానాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని పరిధిలో ఇసుక అవసరం ఉన్న వినియోగదారులు ఆన్‌లైన్ మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. ఒక రోజు లోపల ఇసుక సరఫరా చేయనున్నట్లు వివరించారు. మంథనిలో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి వీలులేదని, సాండ్ ట్యాక్సీ ద్వారా మాత్రమే ఇసుక పొందాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఓడేడ్ లో మొక్కల పంపిణీ

ముత్తారం, జూలై 4: వనమహోత్సవంలో భాగంగా ఓడేడు గ్రామంలో ఇంటింటికీ నాలుగు చొప్పున వివిధ రకాల మొక్కలను కార్యదర్శి స్వప్న గురువారం పంపిణీ చేశారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన బావులు మనకు దక్కేదాకా పోరాటం

గోదావరిఖని : ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

గోదావరిఖని, జూలై 4: మన బొగ్గు బావులు మనకే దక్కే దాకా పోరాటం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం జీడీకే 2 ఇంక్లైయిన్‌లో జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యలో ఈ నెల 5 నుంచి 17వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. శుక్రవారం తెలంగాణలోని అన్ని కలెక్టరేట్ల వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. గని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మాదన మహేశ్, గండి ప్రసాద్, బోగ సతీశ్‌బాబు, ఎంఏ గౌస్, పర్లపల్లి రామస్వామి, బండి మల్లేశ్, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి, రెడ్డి వెంకటస్వామి, పెద్దల్లి శంకర్, పొన్నాల వెంకటయ్య, గుడాల శ్రీధర్, ఎల్ రమేశ్, సదా మల్లేశ్, తదితరులు ఉన్నారు.

ఆర్జీ-1 జీఎం కార్యాలయం ముట్టడి

సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో జీఎం కార్యాలయాల ముట్టడించారు. ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట ఆర్జీ-1 వైఎస్ ప్రెసిడెంట్ సదానందనం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని సింగరేణికి అప్పగించాలని తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కోరుతామని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ ధర్మపురి తెలిపారు. ఇక్కడ ఐఎన్‌టీయూసీ సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌చార్జి వికాస్‌కుమార్, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి శ్రీనివాస్, దేవులపల్లి రాజేందర్, కార్యదర్శులు బత్తుల పోచయ్య, మల్లికార్జున్, గడ్డం కృష్ణ, బ్రాంచీ సెక్రటరీలు నాగరాజు, బుర్ర జగన్మోహన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎడులాపురం శ్రీనివాస్, నాయకులు లగిశెట్టి ఆంజనేయులు, మండ రమేశ్, పుట్ట రమేశ్, తాళ్ల కుమార్, నాయిం పాష,. గంగాధర్, దాసరి నర్సయ్య, పిట్ సెక్రటరీలు ఉన్నారు.

ఓసీపీ-1లో నల్ల బ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్ కాలనీ, జూలై 4:ఆర్జీ-3 ఓసీపీ-1 సైటాఫీసులో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి వెంకటస్వామి, కొలిపాక సారయ్య, ప్రభాకర్ రెడ్డి, వినయ్, రఘు, శ్రీను, సంజీవయ్య, దిలీప్, కొమురయ్య, రాజన్న, జహీర్, తిరుమలేశ్, శంకరయ్య పాల్గొన్నారు.

వేలం నిలిపివేయాలి

పెద్దపల్లి టౌన్, జూలై 4 : కేంద్రప్రభుత్వం బొగ్గుబావుల వేలాన్ని నిలిపివేయాలని సీపీఎం పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని సీపీఎం కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. బొగ్గుబావుల వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు శుక్రవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ ఆర్ల సందీప్, సురేశ్, ప్రశాంత్, నవీన్, అశోక్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

యైటింక్లయిన్ కాలనీ, జూలై 4: బొగ్గు బ్లాక్ వేలం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కోల్‌బెల్టు ప్రాంతంలోని కలెక్టరేట్ల ఎదుట ఈ నెల5న చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ అధ్యక్షుడు ఉల్లి మొగిలి కోరారు. ఈ మేరకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆర్జీ-2 డివిజన్ కమిటీ సమావేశం స్థానిక యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ధర్నాకు రామగుండం రీజియన్‌లోని కాంట్రాక్ట్ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రవి, రామన్న, రాజు, జయరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధి పనులు గుర్తుంటాయి

ముత్తారం, జూలై 4: పదవీ కాలం ముగిసినా చేసిన అభివృద్ధి పనులు ఎల్లకాలం గుర్తుండిపోతాయని ఎంపీడీవో లలిత అన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ సుమన్ తో కలిసి వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్‌తో పాటు ఎంపీటీసీలకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, ఎంపీటీసీలు దొడ్డ గీతారాణి బాలాజీ, అల్లం తిరుపతి, రామగల్ల పోచమ్మ, బియ్యని శ్యామలాసదానందం, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీవో దయామణి, పంచాయతీ రాజ్ ఏఈ వరలక్ష్మి, ఏపీఎం పద్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ సర్పంచులు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, మేడగొని సతీశ్, ఆకోజు అశోక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్ ఎంపీటీసీకి సన్మానం

కమాన్‌పూర్, జూలై 4: కమాన్‌పూర్-1 ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్ పదవీ కాలం గురువారం ముగియగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సిద్ధిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, రామ్మూర్తి, రాజ్‌కుమార్, సురేశ్ ఉన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా రవీందర్

ముత్తారం, జూలై 4: ముత్తారం ఎంపీపీ పదవీ కాలం ముగియడంతో మండల ప్రత్యేకాధికారిగా డీఆర్డీవో రవీందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. డీఆర్డీవోను ఎంపీడీవో లలిత, ఎంపీవో బైరి వేణు మాధవ్ తో కలిసి మండంలోని కార్యదర్శులు సన్మానించారు.

ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగింత

రామగిరి, జూలై 4: రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తన పదవి బాధ్యతలను గురువారం ప్రత్యేక అధికారి డీపీవో ఆశాలతకు అప్పగించి శాలువాతో సన్మానించారు. ఇక్కడ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రాణి, ఎంపీవో మూల సమ్మిరెడ్డి, సూపరింటెండెంట్ ఉమేశ్, వివిధ గ్రామాల సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఓదెల, జూలై 4: ఓదెల మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్ రెడ్డిని నియమించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్, ఉపాధి హామీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన స్పెషల్ అధికారికి ఎంపీడీవో తిరుపతి శాలువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్ర మంలో సూపరిండెంట్ శ్రీధర్, ఉద్యోగులు వెంకన్న, సతీశ్, ప్రసాద్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మొక్కలు నాటాలి

పెద్దపల్లి రూరల్, జూలై 4: ఇంటింటా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చీకురాయిలో గురువారం మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఎంపీవో సుదర్శన్, కార్యదర్శి రాధ పాల్గొన్నారు.

కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ, జూలై 4: సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-1లో రామగుండం రీజియన్ సింగరేణి దవాఖాన ఆధ్వర్యంలో గురువారం కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపును ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు ప్రారంభించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రామచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఇంజినీర్లు శేఖర్‌బాబు, శ్రీనివాస్, పీఎం రవీందర్ రెడ్డి, మేనేజర్ ఉదయ్ హరిజన్, సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళి

కమాన్‌పూర్, జూలై 4: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మహనీయులకు నివాళులర్పించారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, వివేకానంద వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకమంలో బీఆర్ఎస్‌పై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, పొన్నం రాజేశ్వరి, లక్ష్మీమల్లు, తాటికొండ శంకర్, కోలేటి చంద్రశేఖర్, నీలం శ్రీనివాస్, చలమయ్య, రామ్మూర్తి, రాజ్‌కుమార్, సురేశ్, తాటిపల్లి శ్రీనివాస్ ఉన్నారు. మండల కేంద్రంలోని గోకుల్‌నగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

ముత్తారం, జూలై 4: మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన కాసు సుకన్య ట్రిపుల్‌ఐటీలో ప్రతిభ కనబరిచింది. ఇటీవల విడుదలైన ఐఐటీ ఫలితాల్లో 410వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా సుకన్యతో పాటు ఆమె తల్లిదండ్రులు కొమలత, రాజశేఖర్‌లను హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయుడు రాపెల్లి రాజేశ్వర్ రావు, గ్రామస్తులు అభినందించారు.

ధర్మారం,జూలై4: ధర్మారం తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థి సందనవేణి సాయి మాధవ్ బాసరలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థి సాయి మాధవ్ పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించాడని ప్రిన్సిపల్ మన్నెదీనా తెలిపారు.

7న ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి, జూలై4: పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు ఈ నెల 7న ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయనున్నట్లు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలుగా పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మెగా లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయించండి

కోల్‌సిటీ/జ్యోతినగర్, జూలై 4: అంతర్గాం మండలం లింగాపూర్‌లో అర్ధంతరంగా నిలిచిన మెగా లెదర్ ఇండస్ట్రీని రాష్ట్ర ప్రభుత్వంతో పునఃనిర్మాణం చేయించి దళిత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు కోరారు. గురువారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను కలిసి విన్నవించారు. లింగాపూర్‌లో తోలు శుద్ధి పరిశ్రమ, షూస్, బెల్టు ఇతరత్రా లెదర్ ఆధారిత వస్తువులు తయారు చేసేందుకు ఉమ్మడి జిల్లాలో 5వేల మందికి ఆనాటి ప్రభుత్వం శిక్షణ ఇప్పించిందని లిపారు. ఆగ్రా, చెన్నై, హైదరాబాద్, ముంబై నగరాలలో తోలుతో తయారయ్యే, వివిధ రకాల వస్తువుల కోసం శిక్షణఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, లింగయ్య, రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ సక్సెస్

పెద్దపల్లి టౌన్, జూలై 4: నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన దేశ్యా వ్యాప్త విద్యా సంస్థల బంద్ జిల్లాలో విజయవంతమైంది. విద్యార్థి సంఘాలు ముందుగానే ప్రకటించడంతో జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు బంద్ పాటించి సహకరించాయి. విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ నాయకులు జిల్లెల్ల ప్రశాంత్, కొమ్ము అభిలాష్, ఆర్లా వికిల్, కల్వల శ్రీకాంత్‌స్టాలిన్, రేణికుంట్ల సుమన్, సన్నీకుమార్, పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూలై 4: మండలంలో విద్యా సంస్థలు బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామగల్ల సురేశ్ తెలిపారు. బంద్ కు సహకరించిన విద్యా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలి

ధర్మారం,జూలై4: గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని డీపీవో ఆశాలత జీపీ కార్యదర్శులు, కార్మికులను ఆదేశించారు. పత్తిపాక, బంజేరుపల్లిలో ముగ్గురికి డెంగీ జ్వరాలు వచ్చాయి. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆయా గ్రామాల్లో పరిస్థితిని డీపీవో ఆశాలత గురువారం పరిశీలిం చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీపీవో సూచించా రు. ఆమె వెంట ఎంపీవో రమేశ్, జీపీ కార్యదర్శులు సుమల త,శిరీష, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.